PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

సోమవారం 06-04-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 212 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్లు కోల్పోతాయనడం అవాస్తవం - మోదీ


2లో..

- జనాభా నియంత్రణ పాటించడం వల్ల భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు, దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్లను కోల్పోతాయన్న ప్రచారంలో నిజం లేదని మోదీ స్పష్టం చేశారు.
- ఇవి కేవలం భయాందోళనలు సృష్టించేందుకు చేస్తున్న అవాస్తవాలని ఆయన కొట్టిపారేశారు.
- కేరళలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ పాలన ముగిసిపోతుందని, రాబోయే ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



## భారత్ వస్తున్న ఇరాన్ చమురు నౌక చైనాకు మళ్లింపు..

### అసలు కారణం ఇదే

ఇరాన్ ముడిచమురును మనదేశానికి తీసుకువస్తున్న ఒక నౌక, ప్రయాణం మధ్యలో రూట్ మార్చి చైనా (జష్ట్రఱఅఖ)కు వెళ్తోందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ గమ్యస్థానం మారడానికి చెల్లింపులు కారణమని వాటి సారాంశం. దీనిపై తాజాగా భారత పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ స్పందించింది. నౌక దారి మళ్లడానికి చెల్లింపులు కారణం కాదని స్పష్టం చేసింది. చమురు వాణిజ్యం ఎలా జరుగుతుందో తెలియకుండానే కొందరు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొంది. నిర్వహణపరమైన సౌలభ్యాలు, ట్రేడ్ ఆప్టిమైజేషన్‌లో భాగంగా కొన్నిసార్లు నౌకలు గమ్యస్థానాలు మార్చుకుంటాయని వివరించింది.

కాగా.. భారత్‌కు రావాల్సిన ఇరాన్ ముడి చమురు ట్యాంకర్ 'పింగ్ షున్' తన గమ్యస్థానాన్ని మార్చుకొని చైనా వైపు వెళుతున్నట్లు షిప్ ట్రాకింగ్ వెబ్‌సైట్ కెప్లర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. పేజి 2లో ▶

## సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీగా గంజాయి స్వాధీనం




సికింద్రాబాద్: సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. రూ.50 లక్షల విలువైన గంజాయితోపాటు, రూ.72,500 నగదును రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విక్రయానికి యత్నించిన నలుగురిని అరెస్టు చేశారు. తుని నుంచి రైలులో హైదరాబాద్, ముంబయికి గంజాయి సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సిఎం రేవంత్ ఓకే




బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పేజి 2లో ▶

- రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి
- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు
- 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన
- అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి

## రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా పనిచేయాలి: జస్టిస్ బీవీ నాగరత్న


2లో..



### దేశానికి ఫ్యూచర్ సిటీ

## అమరావతి

ఒక్క వైసీపీ మినహా దేశంలోని అన్ని పార్టీలు ఏపీ రాజధాని అమరావతికి అండగా నిలిచాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పార్లమెంటు ఉభయ సభల్లో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు పలికాయని, కేవలం వైసీపీ ఎంపీలు మాత్రమే వ్యతిరేకించి వాకౌట్ చేశారని ఆయన విమర్శించారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాజధాని ఆవిర్భావం, వైసీపీ కుట్రలు, పునర్నిర్మాణంపై సీఎం వివరించారు. పేజి 2లో ▶

- పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత
- అమరావతి ఏపీ ఆత్మ, గుండెకాయ
- రాష్ట్ర ప్రయోజనాలపై వైసీపీ కుట్రలు
- ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు
- 2028 నాటికి రాజధాని ప్రధాన పనులు పూర్తి

## డొనాల్డ్ ట్రంప్ చెప్పినట్లే కేంద్రం పాలన: మహేశ్‌కుమార్ గౌడ్




## కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో కౌంట్‌డౌన్ మొదలైంది: కేటీఆర్



హైదరాబాద్: క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం పీఠాలు బీఆర్ఎస్ కైవసం కావడం హర్షణీయమని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అధికార కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ఆ స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుందన్నారు. "అణచివేత, అప్రజాస్వామిక చర్యలకు రాష్ట్రంలో తావులేదని ఈ తీర్పు స్పష్టం చేసింది. కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో కౌంట్‌డౌన్ మొదలైందని ఈ ఫలితాలు చెప్పాయి. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు" అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

## ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా

- పౌగ్వాదం: ఓటింగ్ ప్రక్రియలో (చేతులు ఎత్తే క్రమంలో) నిబంధనల విషయంలో ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ కౌన్సిలర్లు అధికారులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం ఎమ్మెల్యే సమావేశం నుండి బయటకు వెళ్ళిపోయారు.

## సీఐడీ విచారణకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి


2లో..

## ఆరు గ్యారంటీలు అమలైనట్లు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం:


2లో..

రాజీనామా సవాల్: రాష్ట్రంలోని ఏ గ్రామంలోనైనా "ఆరు గ్యారంటీలు" పూర్తిగా అమలు చేసినట్లు నిరూపిస్తే తాను తన పదవికి రాజీనామా చేస్తానని బండి సంజయ్ ప్రకటించారు.

## గజ్వేల్ ఘటన..

### రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే: హరీశ్


2లో..

ఘటన: గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షురాలు, పార్టీ శ్రేణులు ర్యాలీగా ప్రవేశించారు.

# సంపాదకీయం

## మావిగన్.. మారీచ!

'ఊరందరిదీ ఒక దారి అయితే ఉలిపి కట్టెది మరో దారి' అని అంటారు. అమరావతిని మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాజధానిగా నిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని రాజకీయ పార్టీలూ ఏకాభిప్రాయంతో ఆమోదించగా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రతిపక్ష పార్టీ వైసీపీ మాత్రం వ్యతిరేకించడం ఈ సామెతను గుర్తుచేస్తున్నది. రాష్ట్రం ఏర్పడిన 12 ఏళ్ల తర్వాత మా రాజధాని ఇది అని అధికారికంగా చెప్పుకోవలసి రావడమే దౌర్భాగ్యం అనుకుంటే సదరు బిల్లును కూడా వ్యతిరేకించడాన్ని ఏమనుకోవాలి? పిచ్చికి మందు ఉంటుంది గానీ అసూయ, ద్వేషాలకు మందు ఉండదు. రాష్ట్ర రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందుతున్న సమయంలోనే తాను మళ్లీ అధికారంలోకి వస్తే రాజధానిని మారుస్తానని ప్రకటించడంతో పాటు మచిలీపట్నం --విజయవాడ--గుంటూరును కలిపి 'మావిగన్' పేరిట రాజధానిని ఏర్పాటు చేసుకోవచ్చునని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన ప్రకటనతో రాష్ట్ర ప్రజలే కాకుండా వైసీపీ నాయకులు కూడా నిర్ఘాంతపోయారు. అమరావతి అనే పేరు ఉచ్చరించడానికి కూడా జగన్‌రెడ్డి ఎందుకు ఇష్టపడటం లేదో తెలియదు. అమరావతిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి రెండు లక్షల కోట్ల రూపాయలు అవసరమని, అంత డబ్బును ఒకేచోట ఖర్చు చేస్తే మిగతా ప్రాంతాల పరిస్థితి ఏమిటని ఆయన పాత పాటనే అందుకున్నారు. అమరావతి నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్ నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదు. రైతులు ఉదారంగా ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి విక్రయించడం ద్వారా వచ్చిన డబ్బుతోనే మౌలిక సదుపాయాలు, నిర్మాణాలు చేపడుతున్నారు. అమరావతి అనేది సెల్ఫ్ సస్టెయినబుల్ ప్రాజెక్టు అని తెలిసి కూడా గతంలో చేసిన దుష్ప్రచారాన్ని జగన్‌రెడ్డి మళ్లీ మొదలుపెట్టారు. ఇలాంటి అసంబద్ధ ఆలోచనలు, నిర్ణయాలు, చర్యల వల్ల గత ఎన్నికల్లో చావుదెబ్బ తిన్నప్పటికీ తమ నాయకుడి వైఖరిలో మార్పు రాకపోవడాన్ని వైసీపీకి, జగన్‌కు మద్దతుగా నిలుస్తున్న బుద్ధిజీవులు కూడా జీర్ణించుకోలేకపోతున్నారు. గతంలో జరిగిందేదో జరిగిపోయింది, ఇకనైనా రాజధాని గురించి మాట్లాడకపోవడం మంచిది అని పలువురు సలహాలు కూడా ఇస్తున్నారు. అయినా ఇవేవీ పట్టని జగన్‌రెడ్డి ఇప్పుడు మూడు రాజధానులను పక్కనపెట్టి 'మావిగన్' అనే కొత్త పేరును తెరపైకి తెచ్చారు. ఈ పేరు చెబుతున్నప్పుడు ఆయన స్వరంలో అంతులేని వెటకారం ధ్వనించింది. అమరావతి విషయంలో జగన్‌రెడ్డి వైఖరి వెల్లడి అయిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు అదృష్టవంతుడు అని మరోమారు రుజువైంది. జగన్‌రెడ్డి వంటి వ్యక్తి రాజకీయ ప్రత్యర్థిగా ఉండటాన్ని మించిన అదృష్టం ఏముంటుంది? 2024 ఎన్నికల్లో చంద్రబాబు బంపర్ మెజారిటీతో అధికారంలోకి రావడానికి కారణం ఏమిటి? తెలుగుదేశం--జనసేన--బీజేపీ ఒక కూటమిగా ఏర్పడటమా? లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రా? చంద్రబాబు జైలుకు వెళ్లడమా? లేక చంద్రబాబు రాజకీయ వ్యూహాలా?

ఇవేవీ కావు-- అప్పుడు ముఖ్యమంత్రిగా ఉండిన జగన్మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ముఖ్యమంత్రి ఎలా వ్యవహరించకూడదో అలా వ్యవహరిస్తూ అరాచకాలను పెంచి పోషించడం ద్వారా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేశారు. 2019కి పూర్వం జగన్‌రెడ్డి ఎలాంటి వారో, ఆయన నైజం ఎటువంటిదో ప్రజలకు తెలియదు. దివంగత రాజశేఖరరెడ్డి కుమారుడిగా ఆయనను అభిమానించారు. జగన్‌రెడ్డిలో రాజశేఖరరెడ్డిని చూసుకున్నారు. ఈ కారణంగానే 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్‌రెడ్డికి కట్టబెట్టారు. ఇక అప్పటి నుంచి జగన్‌రెడ్డి నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధపడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు తత్వం బోధపడింది. ఫలితమే బంపర్ మెజారిటీతో కూటమి అధికారంలోకి వచ్చింది. సరే జరిగిపోయిందేదో జరిగిపోయింది అని ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీలు ఆత్మపరిశీలనకు ఉపక్రమిస్తాయి. తప్పు ఎక్కడ జరిగిందో గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకుంటాయి. సదరు పొరపాటు మళ్లీ జరగబోదని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తాయి. జగన్‌రెడ్డి ఈ ప్రాథమిక సూత్రాన్ని కూడా పట్టించుకోవడం లేదు. రాజకీయాల్లో అయినా, మరెందులో అయినా వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ఎదగడానికి ప్రయత్నించడం సహజం. అయితే తాను అనుకున్నదే నిజమని నమ్మే జగన్‌రెడ్డి మరో అభిప్రాయం వినడానికే ఇష్టపడరు. ఈ క్రమంలో హైహై నాయకా అనే భజనపరులే ఆయన చుట్టూ ఏర్పడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా వ్యతిరేకత ఆయన దృష్టికి వెళ్లకుండా పరదాలు కప్పారు. 2019 ఎన్నికలతో పోలిస్తే ప్రజల్లో జగన్‌కు మద్దతు పెరిగిందని నమ్మబలికారు. 2019లో దాదాపు యాభై శాతం ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ బలం 55 శాతం దాటిందని తాము భ్రమించడమే కాకుండా జగన్‌రెడ్డిలోనూ భ్రమలు కల్పించారు. ప్రజలకు డబ్బు పంచితే గంపగుత్తగా ఓట్లు పడతాయని కాకి లెక్కలు వేసుకున్నారు. ఈ భజన బృందం మాటలు నమ్మిన జగన్‌రెడ్డి 'వై నాట్ 175' అనే నినాదాన్ని ఎత్తుకున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత డామిట్ కథ అడ్డం తిరిగింది అని తెలిసి కూడా నెపాన్ని ఈవీఎంలపై తోసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావస్తోంది. ఇంకేముందీ ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, మూడేళ్లు కళ్లు మూసుకుంటే జగన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తారని చిడతలు కొట్టడం మొదలెట్టారు. జగన్ పర్యటనల సందర్భంగా కృత్రిమ హడావిడికి రూపకల్పన చేస్తున్నారు. ఎన్నికల్లో తమను ప్రజలు ఎందుకు తిరస్కరించారో తెలుసుకొనే ప్రయత్నం చేయకపోగా తాము మళ్లీ అధికారంలోకి వస్తే తమ పాలన మరింత భయానకంగా ఉంటుందని ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం మొదలెట్టారు.

అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలను ప్రజలు మరచిపోకుండా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. రప్పా రప్పా అంటూ కత్తులు, గొడ్డళ్లు చేపట్టి స్వైరవిహారం చేస్తున్నారు. ఈ చర్యలేవీ 2029లో అధికారంలోకి రావడానికి ఉపయోగపడవని తెలుసుకొనే ప్రయత్నం చేయడంలేదు. తద్వారా 2029లో కూడా మళ్లీ ప్రతిపక్షంలోనే కొనసాగడానికి దారులు వేసుకుంటున్నారు. జగన్‌రెడ్డి పందిని చూపి నంది అంటే అదే నిజమని, నందిని చూపి పంది అంటే కూడా అది నిజమని నమ్మేవాళ్లు వైసీపీలో పుష్కలంగా ఉన్నారు. ఆ పార్టీలో సొంత బుర్ర వాడుతున్న వాళ్ల సంఖ్య తగ్గిపోతోంది. వైసీపీ నాయకులకు తోడుగా పేటీఎం బ్యాచ్ ఉండనే ఉంది. జగన్‌రెడ్డి తాడేపల్లిలో ప్యాలెస్ కట్టుకుంటే అదే రాజధాని అని ప్రచారం చేశారు. ఛ ఛ అదేమీ కాదు.. మూడు రాజధానులు అంటే ఎగిరి గంతేశారు. ఇప్పుడు అది కూడా కాదు 'మావిగన్' అంటే ఆనందంతో కేరింతలు కొడుతున్నారు. మెడకాయ మీద తలకాయ-- ఆ తలకాయలో ఇంత గుజ్జు ఉన్న ఎవరైనా 'మావిగన్' అని జగన్‌రెడ్డి నోటివెంట వెలువడిన వికారాన్ని ఏవగించుకుంటారు. ఈ 'మావిగన్' ప్రతిపాదన తర్వాత ఇటీవలి కాలంలో ఎప్పుడూ చూడనంతగా జగన్‌రెడ్డిపై ట్రోలింగ్ జరగడాన్ని చూస్తున్నాం. జగన్ అండ్ కోను పిచ్చివాళ్ల సమూహంగా సోషల్ మీడియాలో చిత్రిస్తూ ట్రోలింగ్ జరిగింది. జగన్‌రెడ్డి రోత మీడియా సంగతి చెప్పే పనేలేదు. అందరి నోటా 'మావిగన్' మాటే అంటూ ఆత్మవంచనకు పాల్పడ్డారు. ఈ ఆలోచనే మేలు అని మేధావులు, ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారని నమ్మబలికించే ప్రయత్నం చేస్తున్నారు. మహా నగరాలతో 'మావిగన్' పోటీ పడుతుందని ప్రచారం కూడా మొదలెట్టారు. పార్టీ అధినేతలు నోరు జారినా, ఆచరణ సాధ్యం కాని ప్రతిపాదనలు వారి నోటి వెంట వెలువడినా అదెలా సాధ్యమని వారించిన నాయకులను, సలహాదారులను ఎందరినో చూశాం. ఒక్క జగన్‌రెడ్డి విషయంలోనే ఇందుకు విరుద్ధంగా జరుగుతోంది. తనతో విభేదించే వారిని జగన్‌రెడ్డి ఇష్టపడరేమో తెలియదు. లేదా సొంత బుర్రతో ఆలోచించడాన్ని ఆ పార్టీ నేతలు మరచిపోయారేమో తెలియదు. బుద్ధి, జ్ఞానం ఏ మాత్రం ఉన్నా రాజధాని విషయంలో తలదూర్చడం ఎందుకు అని సలహా ఇవ్వాలి. అలా కాకుండా 'మావిగన్' అనే పిచ్చి ప్రతిపాదనను సమర్థించాలనుకోవడం చూస్తే జగన్‌రెడ్డి చుట్టూ అనుకూల శత్రువులు దడి కట్టారా? అన్న అనుమానం కలుగుతుంది.

## బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే

మొదటి పేజీ తరువాయి

ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

## ఆరు గ్యారంటీలు అమలైనట్లు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం:

మొదటి పేజీ తరువాయి

హుజూరాబాద్ గ్రామీణం: రాష్ట్రంలోని ఏ గ్రామంలోనైనా ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని, అమలు కాలేదని తాను నిరూపిస్తే ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోతారా? అని సీఎం రేవంత్‌రెడ్డికి.. కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం సిర్సపల్లి శివారులో ప్రతిపాదిత డంపింగ్ యార్డు స్థలాన్ని శనివారం ఆయన స్థానిక భాజపా నాయకులు, గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రికి దమ్ముంటే తన సవాల్‌ను స్వీకరించాలన్నారు. గతంలో బిహార్, దిల్లీ, మహారాష్ట్ర, హరియాణా ఎన్నికలకు రేవంత్‌రెడ్డి స్టార్ క్యాంపెయినర్‌గా వెళ్లారని, తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామని చెప్పడంతో అక్కడి ప్రజలు వాస్తవాలు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టారన్నారు. ఇప్పుడు కేరళలోనూ అలాగే ప్రచారం చేస్తున్నారని, డబ్బు మూటలు పంచడానికే ముఖ్యమంత్రి కేరళ వెళ్లారని ఆరోపించారు. అక్కడి ప్రజలు, మీడియా తెలంగాణలో పర్యటిస్తే ఆరు గ్యారంటీల అమలుపై వాస్తవాలు తెలుస్తాయన్నారు. అబద్ధాలు ఆడటంతో రేవంత్‌రెడ్డికి ఆస్కార్ కంటే పెద్ద అవార్డు ఇవ్వాలని ఎద్దేవా చేశారు. డంపింగ్ యార్డు ఏర్పాటును అప్పటి భారాస ప్రభుత్వం ప్రతిపాదించగా, ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు అమలు చేస్తోందని అన్నారు.

## డొనాల్డ్ ట్రంప్ చెప్పినట్లే కేంద్రం పాలన: మహేశ్‌కుమార్ గౌడ్

మొదటి పేజీ తరువాయి

ఆదిలాబాద్ అర్బన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పినట్లు కేంద్ర ప్రభుత్వం నడుస్తోందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ ధ్వజమెత్తారు. శనివారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాకేంద్రాలకు వచ్చిన ఆయన డీసీసీ కార్యవర్గ సమావేశాల్లో మాట్లాడారు. భాజపా, ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ సంస్థలు దేవుడి మీద ప్రమాణం చేస్తూ ఆ దేవుడినే మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికలు వచ్చినపుడు శ్రీరాముడు, ఆంజనేయుడు గుర్తుకు వస్తారా?అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా.. దేశానికి తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. ఇంధన ధరలను పెంచి ప్రజలపై భారం మోపుతున్నారన్నారు. భాజపా మతం పేరుతో ఓట్లు అడిగితే కాంగ్రెస్ పార్టీ విద్య, వైద్యం, వ్యవసాయం, అభివృద్ధి పేరుతో ఓట్లు అడుగుతుందన్నారు.

మరోవైపు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన భారాస పనైపోయిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్లు దోచుకుని కేసీఆర్ ఫామ్ హౌజ్‌కే పరిమితమయ్యారని విమర్శించారు. కేటీఆర్, హరీశ్‌రావు కుర్చీ కోసం కొట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 101 సీట్లు సాధిస్తుందని జోస్యం చెప్పారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో గెలిచి రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా

మొదటి పేజీ తరువాయి

ఖానాపూర్: నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ఆదివారానికి వాయిదా పడింది. చైర్మన్ ఎన్నిక సందర్భంగా చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అధికారులతో ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే సమావేశం నుంచి ఎమ్మెల్యే బయటకు వెళ్లిపోయారు. మరోవైపు మున్సిపల్ కార్యాలయం ఎదుట భాజపా, బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులను ఆయన బెదిరిస్తున్నారని ఆక్షేపించారు.

ఖానాపూర్ మున్సిపాలిటీలో మొత్తం 12 కౌన్సిలర్ స్థానాలు ఉన్నాయి. ఇటీవల ఎన్నికల్లో బీఆర్ఎస్ 4, భాజపా 4, కాంగ్రెస్ 3, స్వతంత్రులు ఒకరు గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థి, ఎక్స్ అఫీషియో ఓటుతో కాంగ్రెస్ బలం ఐదుకు చేరింది. ముందుగా చైర్‌పర్సన్ ఎన్నిక వేళ భాజపా అభ్యర్థి మౌనిక పేరును అధికారులు ప్రతిపాదించారు. దీనిపై ఎమ్మెల్యే బొజ్జు అభ్యంతరం వ్యక్తం చేశారు. ముందుగా భాజపా అభ్యర్థి పేరు ఎలా ప్రతిపాదిస్తారంటూ ఆందోళనకు దిగారు. ఈ గందరగోళం నడుమే చైర్మన్ ఎన్నికను అధికారులు ఆదివారానికి వాయిదా వేశారు.

## గజ్వేల్ ఘటన..

### రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే: హరీశ్

మొదటి పేజీ తరువాయి

గజ్వేల్: గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి డీసీసీ అధ్యక్షురాలు, కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీగా వెళ్లారు. ఆఫీసులో సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో పెట్టి, కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ ఘటనను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే జరిగిందన్నారు. ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడిగా పేర్కొన్నారు. ఈ దాడిని పోలీసులు ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. క్యాంపు ఆఫీసుపై దాడులు చేస్తుంటే శాంతిభద్రతలు ఉన్నట్లా.. లేనట్లా? అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలపై దాడులు జరగడం సిగ్గుచేటని మండిపడ్డారు.

## రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా పనిచేయాలి: జస్టిస్ బీవీ నాగరత్న

మొదటి పేజీ తరువాయి

ప్రజాస్వామ్య పాలనను పరిరక్షించడానికి.. భారత ఎన్నికల సంఘం , కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్..తదితర రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా పనిచేయాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న అన్నారు. ఎన్నికల సంఘంతో పాటు ఇతర కేంద్ర సంస్థలు కూడా రాజకీయాలకు అతీతంగా.. స్వయంప్రతిపత్తితో పని చేయడం ముఖ్యమన్నారు. పట్నాలోని చాణక్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జస్టిస్ బీవీ నాగరత్న మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ జవాబుదారీతనాన్ని పర్యవేక్షించడానికి ప్రత్యేక సంస్థలను ఏర్పాటు చేశారని న్యాయమూర్తి పేర్కొన్నారు.

### ఎన్నికల నిర్వహణ

దేశంలో ఎన్నికలు నిర్వహించడం అనేది ఒక రొటీన్ పని మాత్రమే కాదని..దేశం ముందుకు వెళ్లడానికి చేపట్టే ప్రక్రియ అని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఆ ప్రక్రియపై ఈసీ నియంత్రణ కలిగి ఉండాలన్నారు.

## సీఐడీ విచారణకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సీఐడీ విచారణకు హాజరయ్యారు. ఈ ఏడాది జనవరి 29న హుజూరాబాద్‌లో సమ్మక్క జాతర వేళ గొడవ చోటుచేసుకుంది. పోలీసుల విధుల్లో అడ్డంకి, దూషణలు, మతవిద్వేష వ్యాఖ్యలు చేసినట్లు కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు అయింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సీఐడీకి అప్పగించింది. కౌశిక్‌రెడ్డితో పాటు ఆయన భార్య శాలినిరెడ్డి హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయానికి వచ్చారు.

## దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్లు కోల్పోతాయనడం అవాస్తవం - మోదీ

మొదటి పేజీ తరువాయి

కేరళలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలయ్యిందని, భాజపా నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పథనంథిట్టలోని తిరువళ్ల మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన ఆయన.. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. జనాభా నియంత్రణ వల్ల దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్లను కోల్పోతాయని వస్తోన్న వాదనలు అవాస్తవమన్నారు.

**రైల్వే ప్రాజెక్టును వదిలేశారు: మోదీ**

కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు.

## భారత్ వస్తున్న ఇరాన్ చమురు

మొదటి పేజీ తరువాయి

వాస్తవంగా శనివారంనాటికి గుజరాత్‌లోని వడినార్‌కు చేరుకోవాల్సి ఉంది. అయితే మళ్లీ ఇప్పుడు చైనాలోని 'డోంగ్యింగ్' గమ్యస్థానంగా ఉందని మీడియా కథనాలు పేర్కొన్నాయి. "నౌకలోని ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (ఏఐఎస్) ట్రాన్స్‌పాండర్ చూపిస్తున్న గమ్యస్థానమే అంతిమమని చెప్పలేం. ప్రయాణ సమయంలో అది ఎప్పుడైనా మారే అవకాశం ఉంటుంది" అని కొందరు పేర్కొన్న సంగతి తెలిసిందే.

'బాబ్ అల్ మాండెబ్' ఇరాన్ నెక్స్ట్ టార్గెట్ కానుందా..? ఆ పోస్టుకు అర్థం ఏంటి..? మార్చి 4న ఖర్గ్ ద్వీపం వద్ద ట్యాంక్‌లోకి చమురు లోడింగ్ చేశారని.. ఇందులో దాదాపు 6,00,000 బ్యారెళ్ల చమురు ఉండొచ్చని సమాచారం. గతంలో భారత్ (×అంఖ్య).. ఇరాన్ చమురుకు ప్రధాన కొనుగోలుదారుగా ఉండేది. ఒకానొక సమయంలో మొత్తం చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా సుమారు 11.5 శాతంగా ఉండేది. 2018లో భారత్ రోజుకు సుమారు 5,18,000 బ్యారెళ్ల ఇరాన్ చమురును దిగుమతి చేసుకోగా.. మే 2019 నాటికి అది రోజుకు 2,68,000 బ్యారెళ్లకు తగ్గింది. ఆ తర్వాత, ఇరాన్‌పై అమెరికా ఆంక్షల కారణంగా ఆ దేశం నుంచి చమురు దిగుమతులు పూర్తిగా తగ్గిపోయాయి.

## దేశానికి ఫ్యూచర్ సిటీ అమరావతి

మొదటి పేజీ తరువాయి

**చట్టబద్ధతతో అజేయం**

అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత రావడంతో ఇక భవిష్యత్తులో దీనిని ఎవరూ ఏమీ చేయలేరని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. అన్ని విధాలా సహకరించిన ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఓట్లు పొంది ఎంపీలుగా గెలిచిన వారు రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించడం దారుణమని, జగన్ సూచనల మేరకే వైసీపీ ఎంపీలు అమరావతి నాశనానికి ప్రయత్నించారని మండిపడ్డారు.

**అమరావతి ప్రస్థానం**

విభజన కష్టాల్లో ఉన్నప్పుడు 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాల భూమిని రాజధాని కోసం ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపొందించి, అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తూ ల్యాండ్ పూలింగ్ తెచ్చామని తెలిపారు. గత పాలకులు అమరావతిని ఎడారి, శ్మశానమని అవహేళన చేస్తూ కుట్రలు పన్నారని, ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాసి బ్రాండ్ దెబ్బతీశారని విమర్శించారు.

**భవిష్యత్ నగరం**

అమరావతి దేశానికే ఒక ఫ్యూచర్ సిటీగా మారుతుందని, ఇది విద్య, ఉద్యోగాలకు నెర్వ్ సెంటర్ అని సీఎం అభివర్ణించారు. అమరావతితో పాటు విశాఖ, తిరుపతి వంటి ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని, గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి సంస్థలు వస్తున్నాయని తెలిపారు. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, దానికి అమరావతి చోదక శక్తిగా నిలుస్తుందని వివరించారు.

**వైసీపీ వికృత రాజకీయం**

పార్లమెంటు చట్టం చేసినా వైసీపీ నేతలు ఇంకా అహంకారం ప్రదర్శిస్తున్నారని చంద్రబాబు విమర్శించారు. మూడు ముక్కలాటలతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, పెట్టుబడిదారులను బెదిరించి తరిమివేయడం నీచమని అన్నారు. తుగ్లక్ పాలనతో రాజధానిని పదే పదే మారుస్తామనడం రాజ్యాంగాన్ని అవహేళన చేయడమేనని, ప్రజలకు నష్టం కలిగించే వారిని చరిత్ర క్షమించదని ఆయన హెచ్చరించారు.

**కేంద్రం సహకారం**

డబుల్ ఇంజన్ సర్కారుతో ఏపీకి రావాల్సిన నిధులు వస్తున్నాయని, పోలవరం, అమరావతి, రైల్వే జోన్ వంటి హామీలను సాధించుకుంటున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రస్తుతం రాజధానిలో 56 వేల కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని, 2028 నాటికి ప్రధాన పనులు పూర్తి చేసి, 2029లో ప్రధాని మోదీతో ప్రారంభింపజేస్తామని చెప్పారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

**- సర్పంచ్ బండ సుకన్య**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 5 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామపంచాయతీకార్యాలయం లో గ్రామ సర్పంచ్ బండ సుకన్య ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు సర్పంచ్ బండ సుకన్య మాట్లాడుతూబాబు జగ్జీవన్ రావ్ జయంతి పతి సంవత్సరం ఏప్రిల్ 5న జరుపుకుంటారు ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు దళిత నాయకుడు మరియు మాజీ ఉప ప్రధాని అయిన బాబు జగ్జీవన్ రావ్(బాబుజి)సేవలను స్మరించుకుంటూ ఈ రోజున వారికి జయంతి జరపడంచాలా శుభదినం వారు జననం 1908ఏప్రిల్ 5న బీహార్ లోని భోజుపురి జిల్లా చందువ గ్రామంలో జన్మించారు వారు అణగారిన వర్గాల అభ్యున్నతికిసామాజిక సమన్వత్వానికి కృషి చేశారు రాజకీయ జీవితం దేశంలోనే అత్యధిక కాలం (సుమారు 30 ఏళ్ల)కేంద్ర మంత్రిగా కార్మిక శాఖ రక్షణ శాఖ వివిధ శాఖలు చేసిదేశానికి ఉప ప్రధానిగా శ్రీ బాబు జగ్జీవన్ రామ్ గారు దేశానికి చేసిన సేవలు ఎనలేనివని, చిరస్మరనీయమని, దళితులను జాగృతం చేయడానికి, వారి సామాజిక, రాజకీయ హక్కుల కోసం దృఢంగా నిలబడ్డారని కొనియాడారు. డా బి.ఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని రూపిందిస్తే, దానికి చట్టం రూపంలో అమలుపరచడానికి జగ్జీవన్ రామ్ గారి కృషి మరువలేనిది అని, అలాంటి మహనీయుల అడుగుజాడల్లో వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు సాగాలని తెలియజేశారు.ఎన్నో సేవలు చేశారని సుకన్య మాట్లాడారుఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివంది దేవేందర్ వాడు సభ్యులు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ వీరబోయిన రమేష్ పంచాయతీ కార్యదర్శి కుమార్ అంబేద్కర్ సంఘాల జిల్లా ఉపాధ్యక్షుడు బండ రమేష్ అంబేద్కర్ సంఘాల నాయకులు బండ దేవయ్య అనంత బుచ్చి రాములు మరియు టిఆర్ఎస్ నాయకులు సుద్దాల సత్తయ్య చిలుక నందన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఎంపీ బండి సంజయ్ ని కలిసిన కొత్తపల్లి బిజెపి నాయకులు

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 5 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు కరీంనగర్ ఎంపీ కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్.
గారినిమర్యాదపూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు శ్రవణ్ యాదవ్. అన్వేష్. నవీన్ యాదవ్. గ్రామస్థులు నాగపురి శ్రీనివాస్. తదితరులుఉన్నారు ఇట్టి విషయం పై వెంటనే స్పందించి ప్రస్తుతం బోర్ మోటార్ మంజూరు చేయడం జరిగింది మరియు రానున్న రోజుల్లో గ్రామ అభివృద్ధి కి తప్పకుండా నిధులు మంజూరు చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది అడగంగని బోరు మోటర్ సాంక్షన్ చేసినందుకు కొత్తపల్లి గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు

# మెదక్. యం పీ రఘునందన్ రావు ఆధ్వర్యం లో సి యం ఆర్ ఆఫ్ చెక్కుల పంపిణీ.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 05 మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం రిపోర్టర్ రాము.



మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆధ్వర్యంలో నార్లాపూర్ గ్రామానికి చెందిన కొవ్వూరు రాజ్ రెడ్డి 19500 నీలం సుధాకర్ 21000 పట్నం శ్రీశైలం 14,500 వేముల పరశురాములు 8000 గోపరి జ్యోతి భరత్ 22000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మాజీ ఉప సర్పంచ్ సంజీవులు మరియు ప్రణయ్ కుమార్ శ్రీనివాస్ నాగరాజు నితిన్ అంజి తరుణ్ మల్లేశం పరశురాములు లోహిదాస్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 5 గంభీరావుపేట మండలం రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ గారి జయంతి వేడుకలను గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సగౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ ఆనాటి స్వాతంత్ర అనంతరం తొలి ప్రభుత్వంలో ఉప ప్రధానిగా మరియు కార్మిక మరియు ఉపాధిశాఖ మంత్రిగా మరియు రైల్వే శాఖ మంత్రిగా మరియు కమ్యూనికేషన్ శాఖ మంత్రిగా మరియుకేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రిగా మరియు దేశరక్షణ శాఖ మంత్రిగా పనిచేస్తూ అన్ని శాఖలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ అట్టడుగున నివసిస్తున్న తాడిత ,పీడత, బడుగు బలహీన వర్గాల శ్రేయస్సుకోసం పాటుపడిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన జయంతి వర్ధంతిలను ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి గ్రామపంచాయతీ ఈవో వినీల్ రెడ్డి అంబేద్కర్ సంఘాల మండల అధ్యక్షులు ఎర్రోళ్ల శంకర్ మాజీ గ్రామ సర్పంచ్ అక్క పెళ్లి బాలయ్య వార్డ్ సభ్యులు ఎగదండి స్వామి గ్యార దేవరాజ్ దేవసాని కృష్ణ చిలుక ప్రశాంత్ నేతి కుంట వరలక్ష్మి అంబేద్కర్ సంఘాల నాయకులు శనిగారపు నరేష్ వర్మ ఇరిగిసందీప్ లక్కం నాంపల్లి గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ దేశెట్టి శిల్ప గ్రామపంచాయతీ అటెండర్ గౌస్ ఉద్దీన్ పంతుల వారి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి.

**దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ నవజీవన్.**

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 05



డా: బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ నవజీవన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ నవజీవన్ మాట్లాడుతూ, డా. బాబు జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో సుదీర్ఘ కాలం విశిష్ట సేవలు అందించి, సామాజిక న్యాయసాధనకు కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ఒక నాయకుడు ఉన్నత స్థాయికి ఎదగాలంటే అనేక సవాళ్లను ఎదుర్కొని, సమస్యలను అధిగమించే ధైర్యం అవసరమని పేర్కొన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కేంద్ర ప్రభుత్వం లో అనేక శాఖలకు మంత్రిగా పనిచేయడమే కాకుండా దేశ ఉప ప్రధానిగా కూడా సమర్థవంతమైన సేవలను దేశానికి అందించారని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ నవజీవన్ అన్నారు.

# బాబు జగ్జీవన్ రావు 119 వ జయంతి.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 05
అక్బర్పేట్ భూంపల్లి రిపోర్టర్ బాస బాలకిషన్





సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ ధర్మాజీ పెట్ బాబూ జగ్జీవన్ రావ్ 119 వ జయంతి సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ తొమ్మిదవ వార్డు ఇన్చార్జ్ జనగామ విజయ్ కుమార్ మాట్లాడుతూలి , (బాబూజీ) అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. విద్య, ఆత్మాభిమానం, సమసమాజ స్థాపన ఆయన ప్రధాన లక్ష్యాలు. అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడటమే నిజమైన స్వాతంత్ర్యం.విద్యను ఆయుధంగా మలుచుకుని సామాజిక విప్లవాన్ని సాధించాలి.పేదరికం, అసమానతలు లేని సమాజ స్థాపనే నా కల.హక్కుల సాధనలో అలుపెరగని పోరాటమే బాబూజీ బాట.
సామాజిక న్యాయం కోసం, సమానత్వం కోసం జీవితాన్ని అంకితం చేయాలి సామాజిక విప్లవ యోధుడు: అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన నాయకుడు.అలాగే ఈరోజు ధర్మాజీపేటలో ఎస్సీ కాలనీలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బాబూజీ విగ్రహ ఏర్పాటుకులి భూమి పూజ కూడా చేయడం జరిగింది, ఇందులో కాలనీవాసులు పెద్దలు, చెందాలు యువత తో పాటు వనం రమేష్ వర్డ్ కౌన్సిలర్ కూడా పాల్గొని విజయవంతం చేయడం జరిగింది . ఈ యొక్క ప్రోగ్రాం లో పాల్గొన్న వారికి పేరుపేరునా ధన్యవాదాలు

# కొమురవెల్లిలో ఘనంగా జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 05 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరియు కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ ఆదేశానుసారం కొమురవెల్లిలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతిని కొమురవెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి కనకరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.లింగంపల్లి కనకరాజు బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లింగంపల్లి కనకరాజు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో జగ్జీవన్ రావ్ పాత్ర అమోఘమని, ముఖ్యంగా సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ఆయన సాదాసీదా జీవనం, ఉన్నతమైన ఆలోచనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు.యువత ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జగ్జీవన్ రావ్ సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు పాల్గొన్నారు.

# సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగింపు

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 5 గంభీరావుపేట మండల రిపోర్టర్



గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి బ్రహ్మోత్సవాలు చివరి రోజున స్వామివారికి శేష హోమం మహా పూర్ణాహుతి. ద్వాదశరదాన బలికరణం దేవత ఉద్వాసనం. గ్రామ బలి ధ్వజ అవరోహణం సాయంకాలం స్వామివారికి సప్తవరణాలు ఏకాంతసేవ కార్యక్రమాలు కనుల పండుగగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మల్లుగారి నర్సా గౌడ్ మాట్లాడుతూ, శ్రీ సీతారామస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల కు చుట్టుపక్కల జిల్లాల నుండి రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యే స్వామివారిని దర్శించుకుని ఆ స్వామి కృప కటాక్షాలతో , ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో చల్లగా ఉండేలా చూడాలని అని అన్నారు శ్రీ రాముని దర్శించుకుంటే కోరిన కోరికలు తీర్చే కోదండరాముడని అన్నారు. ఈ ప్రభుత్వ వాళ్లను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆ శ్రీరాముని కటాక్షం ఉండాలని అన్నారు ఈ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మల్లుగారి నర్సా గౌడ్. కలకుంట్ల కిషన్ రావు. చేపూరి కిషన్. మాణిక్యరావ్.దేవదాస్. గిరి. కిషన్ రావు శ్రీనివాస్ వెంకటరాజం శేఖర్ రెడ్డి. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు:

**- నివాళులర్పించిన సిద్దిపేట ఏసిపి రవీందర్.**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 05 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



స్వాతంత్ర్య సమరయోధుడు, నవభారత నిర్మాత, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట ఏసిపి రవీందర్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ, సమానత్వం మరియు సామాజిక న్యాయం సాధన కోసం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం దేశానికి శాశ్వత ప్రేరణగా నిలిచిందని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని, ఆయన ఆలోచనలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని కొనియాడారు. అలాగే, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ అభిలాష్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగ్జీవన్ రాం ఆశయాలను కొనసాగించాలి.

# బిస్మాట్ స్టేట్ జనరల్ సెక్రటరీ జగ్గు మల్లారెడ్డి.

మేకార్థి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జి తాళ్ల రవీందర్ రెడ్డి ఏప్రిల్ 5



స్వాతంత్ర సమరయోధులుగా, సంఘసంస్కర్తగా, మంచి పరిపాలన దక్షులుగా.. పేరుగాంచిన బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి పురస్కరించుకొని ఈరోజు స్థానిక బిజేఆర్ చౌరస్తాలో బిస్మాట్ (బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) స్టేట్ జనరల్ సెక్రెటరీ జగ్గు మల్లారెడ్డి మరియు జిల్లా ప్రతినిధులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రాం గారి ఆశయాలను కొనసాగించాలని, వారి అడుగుజాడల్లో పయనించే విధంగా విద్యార్థులకు బోధన చేయాలని ఉపాధ్యాయులను కోరారు. భారతదేశానికి దిశా-నిర్దేశాన్ని సూచించిన గొప్ప మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ గారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిస్మాట్ జిల్లా ప్రతినిధులు రవీందర్ రెడ్డి,సికిందర్, శ్రీకాంత్, సత్యం,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.




మేకర్తి దినపత్రిక ఏప్రిల్ 05 మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం రిపోర్టర్ రాము.
మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం కల్వకుంటసర్పంచ్ శ్రీ అందె కొండల్ రెడ్డి గారి అధ్యక్షతన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో కావున గౌరవ ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు పాల్గోన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

**ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి వేడుకలు.**



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 05 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.
సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని , సామాజిక న్యాయ పోరాట యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 119 వ జయంతి సందర్భంగా ఈరోజు తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్ మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ నరేందర్, ఐరేని సాయి తేజ గౌడ్, బిల్ల బాలరాజు, బాబు జగ్జీవన్ రామ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీరన్న పేట గ్రామంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.




మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 05 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
పేద కుటుంబంలో జన్మించి,సుదీర్ఘంగా 50 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా పనిచేసి,8 సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికై,1974లో ఎదురైన కరువు సమయంలో,భారత్ పాక్ యుద్ధ సమయంలో అత్యంత ధైర్య సహసాలు ప్రదర్శించి,దేశానికి ఉప ప్రధానిగా పనిచేసి, దేశ అభివృద్ధి కోసం, ప్రజల్లో సమానత్వం కోసం పని చేసిన యోధుడు,మేధావి డా.బాబు జగ్జీవన్ రామ్ వీరన్నపేట గ్రామ పంచాయతీ ఆవరణలో మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జన్మదినం సందర్భంగా సర్పంచ్ ఎలికట్టే శైలజ శివశంకర్ పూల మాల వేయడం జరిగింది.. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బంగారిగాల్లా కిరణ్ కుమార్ , వార్డు సభ్యులు యాదగిరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పెద్దమ్మతల్లి ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం.భూంపల్లి.



మే కార్తి దినపత్రిక ఏప్రిల్ 05 అక్బర్ పేట్ .భూంపల్లి రిపోర్టర్ బాస బాలకిషన్ .
సిద్దిపేట జిల్లా అక్బర్ పెట్. భూంపల్లి మండలం భూంపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి ఫంక్షన్ హాలును ఈరోజు ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి డిప్యూటీ చైర్పర్సన్ బండ ప్రకాష్ ముదిరాజ్ గారు దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారు హాజరై తమ చేతులు మీదుగా ప్రారంభించారు

# ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి, కేసిఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

మేకార్తి దినపత్రిక
బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మాజీ జడ్పీటీసి సున్నం నాగమణి , మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు , మాజీ ఎంపీపీ మట్ల నాగమణిముమ్మాటికీ ఇది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి. ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడి.పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోంది.ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులపై దాడులు, ప్రజా సంఘాలపై దాడులు, మీడియా పై దాడులు.. నిత్యకృత్యం కావడం సిగ్గుచేటు అనీ , మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు మాజీ ఎంపీపీ,మట్ల నాగమణి లు పత్రిక ప్రకటనలో ఆరోపించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదు? ఒకవైపు "హేట్ స్పీచ్ బిల్" పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ,మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? ఇందిరమ్మ రాజ్యం అని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా?సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారా?ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే,ఇక్కడ పాలనను ఎవరు చూస్తారు?బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు. మీ అణచివేతలకు, మీనిర్బంధాలకు, మీ దాడులకు



బిఆర్ఎస్ పార్టీ అదరదు బెదరదు. ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటం.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని సున్నం నాగమణి,మోరంపూడి అప్పారావుమట్ల నాగమణి రాష్ట్ర తెలంగాణ డీజీపీ ని డిమాండ్ చేస్తున్నాం.

# శాసనసభ్యులు వంశీకృష్ణ కు వినతి పత్రం ఇచ్చిన సూర్య నోముల

**- నర్సింగ్ ఆఫీసర్లకు కనీస వేతనం 40,000/- అమలు చేయాలి తెలంగాణ ఫ్లోరెన్స్ నర్సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్**

మేకార్తి దినపత్రిక
తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ ఆసుపత్రులు, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ మరియు నర్సింగ్ హోమ్స్‌లో పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్లకు కనీస వేతనం 40,000/- నెలకు తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ఫ్లోరెన్స్ నర్సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రస్తుతం అనేక ప్రైవేట్ ఆసుపత్రుల్లో నర్సింగ్ ఆఫీసర్లకు కేవలం 12,000 నుండి 18,000 వరకు మాత్రమే వేతనం చెల్లిస్తున్నారని సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. అదే సమయంలో రోజుకు 10 నుండి 12 గంటలపాటు పనిచేయిస్తున్నప్పటికీ ఓవర్ టైమ్ చెల్లింపులు



లేకపోవడం, వారాంతపు సెలవులు ఇవ్వకపోవడం, ౹ాఖీ, జు౹ా× వంటి ప్రాథమిక హక్కులు అమలు చేయకపోవడం జరుగుతోందని పేర్కొంది.ఇవి భారత కార్మిక చట్టాల స్పష్టమైన ఉల్లంఘనలని సంఘం తెలిపింది. 2019, యాక్ట్ 1948, ఈక్వల్ రెమ్యూనరేషన్ ౹ాష్, 1976 ప్రకారం కనీస వేతనం మరియు సమాన వేతనం చెల్లించడం తప్పనిసరి అని గుర్తుచేసింది. ఇటీవల పార్లమెంట్‌లో 13-02-2026న ఇచ్చిన సమాధానం ప్రకారం, ప్రైవేట్ రంగ నర్సుల వేతనాలు ప్రభుత్వ నర్సులకు సమానంగా లేదా సమీపంగా ఉండాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాల ఆధారంగా నిపుణుల కమిటీ సిఫారసులు రాష్ట్రాలకు పంపినట్టు వెల్లడించింది. ఈ నేపథ్యంలో నర్సింగ్ ఆఫీసర్లకు కనీస వేతనం 40,000/- అమలు చేయాలని, ఓవర్ టైమ్ చెల్లింపులు, ౹ాఖీ, జు౹ా×, వారాంతపు సెలవులు తప్పనిసరి చేయాలని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, చట్టాలను ఉల్లంఘిస్తున్న ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం ప్రభుత్వం వద్ద డిమాండ్ చేసింది. నర్సులు ప్రజల ప్రాణాలను కాపాడే కీలక బాధ్యత నిర్వహిస్తున్నారని, వారికి గౌరవప్రద జీవనం కోసం తగిన వేతనం ఇవ్వడం అత్యవసరమని పేర్కొంది. ఈ కార్యక్రమంలో నోముల సూర్యనారాయణ, పిల్లి మహేష్ ప్రసాద్ పాల్గొన్నారు.

# నంది మేడారం జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా: గడ్డం లింగారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**- న్యాయవాదు లా సమస్యల పరిష్కారమే ధ్యేయం : నూతన అధ్యక్షుడు లింగారెడ్డి**

మేకార్తి దినపత్రిక
న్యాయవాదుల సమస్యల పరిష్కారం ధ్యేయమని కోర్టు సమస్యల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు గడ్డం లింగారెడ్డి పేర్కొన్నారు శనివారం నమస్తే ఇందూర్ పాత్రికేయునితో మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా నంది మేడారం జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు ఈ ఎన్నికలలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గడ్డం లింగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఇదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా బొట్ల లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షుడిగా ప్రతీప్ రెడ్డి కోశాధికారిగా సత్యనారాయణ సంయుక్త కార్యదర్శిగా రాజేశం స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా సంపత్ లు ఎన్నికైనట్లు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో రెండవసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్న న్యాయవాదులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని న్యాయవాదులకు ఏ సమస్యలు ఉన్నా వృత్తిపరంగా వాటిని తన సమస్యలుగా భావించి పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకుంటానని అదేవిధంగా కోర్టు అభివృద్ధి విషయంలో నూతన కోర్టు భవనం మంజూరు గాని పలు అభివృద్ధి సంక్షేమాల గురించి గానీ అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇళ్లకు నగదు 10 లక్షలు పెంచాలి..

**- ఆధార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్..**

మేకార్తి దినపత్రిక
తెలంగాణ ప్రభుత్వం పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇస్తున్న నగదును 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇస్తున్న 5 లక్షలు ఇల్లు నిర్మించుకునేందుకు అరకొరగా ఉన్నాయని తెలిపారు. అదే విధంగా ప్రస్తుతం సిమెంటు ధరలు, ఇనుప చువ్వా, హమాలీల ధరలు భారీగా పెరిగినందున 10 లక్షలకు పెంచాలని కోరారు. అదేవిధంగా బిల్లులను వారంలో కచ్చితంగా లబ్ధిదారుడికి అందే విధంగా చూడాలన్నారు. రెండో




విడత ఇందిరమ్మ ఇల్లు ఏప్రిల్ నెలలో మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఆ మాటలను నిలబెట్టుకోవాలని కోరారు. పేద ప్రజల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మహిళలకు నగదును పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన .ఊకే ముత్తయ్య దొర. కొమ్ము విజయకుమార్. నరపోగు దీప్తి. నరేష్.వెంట ఆధార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడ ప్రాంగణానికి స్థల పరిశీలన చేసిన స్పోర్ట్స్ చైర్మన్,జిల్లా కలెక్టర్

మేకార్తి దినపత్రిక

జిల్లాలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను, యువతను ప్రోత్సహించి క్రీడలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి పెబ్బేరు మున్సిపాలిటీలో పర్యటించారు. స్థానికంగా ఉన్న పిజెపి క్యాంప్ ఆవరణలోని ఖేలో ఇండియా ఫుట్బాల్ మైదానాన్ని పరిశీలించారు. మైదానంలో క్రీడాకారుల సౌకర్యార్థం కలెక్టర్ సొంత నిధులతో ఏర్పాటు చేయించిన హైమాస్ట్ లైటింగ్ సౌకర్యాన్ని జిల్లా కలెక్టర్ తో కలిసి శివసేన రెడ్డి పరిశీలించారు. జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ చూపిస్తున్న శ్రద్ధను అభినందించారు. అనంతరం శివసేనారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో క్రీడల అభివృద్ధికి కలెక్టర్ ఎంతో సహకారం అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా జర్మన్ టెక్నాలజీ తో వనపర్తి జిల్లా పెబ్బేరులో ఒకే స్థలంలో ఫుట్బాల్, హాకీ టర్ఫ్ తోపాటు 400 ట్రాక్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకోసం పిజేపీ క్యాంపు ఆవరణలోని మున్సిపాలిటీ కి చెందిన పది



ఎకరాల అనువైన స్థలాన్ని క్రీడా ప్రాధికార సంస్థ పేరున ట్రాన్స్ఫర్ చేస్తూ తీర్మానిస్తే, రూ. 2.50 కోట్లతో మైదానం ఏర్పాటు చేసేందుకు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సదరు పది ఎకరాల స్థలాన్ని వెంటనే సర్వే చేసి హద్దులు గుర్తించి సదరు స్థలాన్ని క్రీడలకు కేటాయించేందుకు మున్సిపాలిటీ ద్వారా తీర్మానం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు, మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా త్వరలోనే కేలో ఇండియా ఫుట్బాల్ మైదానంలో ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైటింగ్ సౌకర్యాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు.

**ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన కలెక్టర్**

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక గృహ నిర్మాణాన్ని సందర్శించిన కలెక్టర్, లబ్ధిదారుతో మాట్లాడి నిర్మాణ పురోగతి, చెల్లింపుల పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వంచే అందాల్సిన చెల్లింపులు సమయానికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పనుల పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు సమాచారం ఇస్తూ, మున్సిపాలిటీ లో మొత్తం 143 ఇళ్లలో 83 ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తయిందని తెలిపారు. మిగిలిన ఇళ్ల పనులను కూడా త్వరితగతిన ప్రారంభించి, లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెబ్బేరు మునిసిపల్ ఛైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి,కృష్ణ కుమార్ రెడ్డి, డివైఎస్ వో సుధీర్ రెడ్డి,తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీ ఓ రోజా రెడ్డి, మేనేజర్ గణేష్ బాబు కాంగ్రెస్ నాయకులు, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి జిల్లా పర్యటన

మేకార్తి దినపత్రిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో పర్యటనలో ఉన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు కే వి రమణ. ఈ సందర్భంగా 2026 డిసెంబర్ నెలలో జరగబోవు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల గురించి ఏనుగుల రాకేష్ రెడ్డి తో ముచ్చటిస్తున్న సందర్భంగా ఏనుగుల ఆఫీస్ రెడ్డి విస్తృతంగా పనిచేస్తామని స్థానికంగా ఉన్న యువ గ్రాడ్యుయేట్లను ఓటర్లుగా నమోదు చేయించడం తద్వారా బిఆర్ఎస్ పార్టీ తరఫున రాకేష్ రెడ్డి గెలుపుకై పని చేయగలమని వారికి తెలియజేయడం జరిగింది . కే.వి.రమణ ,గాడిద దామోదర్ , చీకటి ప్రసాద్, సిద్దిల రవికుమార్, కాకి ప్రసాద్ తదితరులు ఏనుగుల రాకేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది .

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరం

మేకార్తి దినపత్రిక




రాష్ట్ర పేద ప్రజలకు రేవంత్ సర్కార్ అందిస్తున్న సీఎం ఆర్ ఎఫ్ పథకం ఒక వరంల మారిందని గ్రామ సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సహకారంతో ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎస్ కె చిన్నారెడ్డి చొరవతో మండలంలోని పల్లె హరిపూర్ గ్రామములో శనివారం గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం గ్రామానికి చెందిన మేక సుమలతకు గ్రామ సర్పంచ్ మనిషా సంజీవ్ ఉపసర్పంచ్ ఎస్ రవీ చేతులమీదుగా 22 వేల రూపాయల చెక్కును అందించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పేదలకు ఆస్పత్రుల ఖర్చులకు ప్రభుతం ఆసరా కావడం గొప్ప విషయమని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఈ పథకం ద్వారా పేదలకు కోట్ల రూపాయలు వెచ్చించి ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. చెక్కులు జారీ చేసిన ప్రభుత్వానికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రములో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రామ్సన్ జోరిగే ధర్మయ్య అది సంతోష్ కొంపల్లి సుధాకర్ నరేష్ చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే - జారే

**- మరణించిన వారి కుటుంబ సభ్యులకు పరామర్శలు**

**- పాస్టర్స్ ఫెలోషిప్ శాంతి ర్యాలీలో ఎమ్మెల్యే శాంతి సందేశం**

మేకార్తి దినపత్రిక

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండల కేంద్రంలో మానవత్వానికి నిదర్శనంగా ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను స్వయంగా వారి ఇళ్ళకు వెళ్ళి పరామర్శించి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చిన్నబాబు మరణించగా వారి కుటుంబ సభ్యులను, మైనారిటీ నాయకులు అబ్దుల్ జిన్నా అమ్మ వృద్ధాప్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎం.డి వలీపాషా అమ్మ వృద్ధాప్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను, రోడ్డు ప్రమాదంలో మరణించిన గోవిందాచారి రెండోవ కుమార్తె ఝాన్సీ కుటుంబ సభ్యులను సంతాపం వ్యక్తం చేస్తూ మరణించిన వారి పటాలకు పుష్పాంజలి ఘటించారు. ఇలాంటి కష్టకాలంలో మనం ఒకరికొకరం తోడుగా నిలవడం ఎంతో అవసరం అని పేర్కొన్నారు. తదనంతరం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి ర్యాలీలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాల్గొని శాంతి సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా శాంతి యాత్రలో పాల్గొని మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు మండల పాస్టర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, సీనియర్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాకా రమేష్, దిశ కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, చిన్నశెట్టి గోపి,




దేవయ్య, దాసరోజు రామారావు, మళ్ళా చిన్నా, కుప్పాల రాంబాబు, మురహరి నాగరాజు, పెద్ద సంఖ్యలో పాస్టర్లు, స్థానికులు పాల్గొన్నారు.

# అర్బన్ కాలని అంగన్వాడి కేంద్రంకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు

మేకార్తి దినపత్రిక

దమ్మపేట పంచాయితీ పరిధిలో గల అర్బన్ కాలనిలో ఇటీవల ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ గా నిర్మించిన అధునాతన అంగన్వాడీ కేంద్రంకు 11 మందితో కూడిన ప్రత్యేక కమిటీ సభ్యులుగా చైర్ పర్సన్ సర్పంచ్ పి. రమాదేవి, వార్డు సభ్యుడు రూపా రాంబాబు, ఆశా కార్యకర్త ఎన్. రమణ, గర్భిణి పి. రష్మి, బాలింత సి.హెచ్ కనకదుర్గ, పిల్ల తల్లులు టి.రాజ్యలక్ష్మి, పి.భారతి, ఉపాధ్యాయురాలు ఎం.డి. తస్లీమా, వి.ఓ.లు సి.హెచ్ నాగమణి, వై.బిందు, అంగన్వాడి టీచర్ ఎం.డి గౌస్య లను శనివారం నియమించారు. ఈ ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీల నిర్వహణ, గర్భిణీలకు, చిన్నారులకు పౌష్టికాహార పంపిణీ, ఆహారా తనిఖీ, శుభ్రత, మౌలిక సదుపాయాలు, పిల్లల హాజరు,



ప్రతి నెలా సమావేశం ఏర్పాటు, అంగన్వాడీ కేంద్రం పనితీరు, మందు బిళ్ళల పంపిణి, ఆరోగ్య పరీక్షలు నిర్వహణ చేసే విధంగా చర్యలు తీసుకుంటాము అని కమిటీ సభ్యులు అందరు సహకరించాలి అని, పోషకాహారం గర్భిణుల ఆరోగ్యానికి, శిశువు ఎదుగుదలకు ఎంతో అవసరం అని, కేంద్రం కు కావల్సిన సదుపాయాలు ఏమి కావాలన్నా సమకూర్చుతాము అని సర్పంచ్ తెలియజేశారు. ప్రభుత్వం తరపున ఇచ్చే పోషకాహారంని లబ్దిదారులకు సర్పంచ్ రమాదేవి, వార్డు సభ్యులు రూపా రాంబాబు కలిసి పంపిణి చేశారు. పిల్లల బరువును నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గ్రామస్తులు పగడాల రాంబాబు, శంకరవర అయ్యప్ప, అప్పారావు, ఎం.డి బాబ్ జానీ, పగడాల గోపి, అంగన్వాడీ కేంద్రం నిర్వాహకులు టీచర్ సి.హెచ్ సుమతి, హెల్పెర్లు సి.హెచ్ విజయ, కే.ఆదేమ్మ, చిన్నారులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి కార్యక్రమం పోస్టర్ విడుదల

**- విజయవంతం చేయండి మహనీయుల జయంతి కార్యక్రమం**

మేకార్తి దినపత్రిక



ఉమ్మడి పుల్కల్ మండలం లో వివిధ గ్రామాల సర్పంచ్ ఉపసర్పంచ్ మెంబర్ బహుజన నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేసిన సభ నిర్వాహకులు

ఇ కార్యక్రమం లో సభ నిర్వాహకులు అరిటిక్యాల శంకరయ్య. పొట్టిపల్లి మొగులయ్య. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె సంజీవయ్య. సంగారెడ్డి జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య. బహుజన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్రరం దేవదాస్. సర్పంచ్ లు. రమేష్. యాదగిరి.భాస్కర్ ఉప సర్పంచ్ నత్తి సందీప్ కుమార్ వీఞా మండల అధ్యక్షులు ఎర్రోళ్ల రమేష్.మ్యాదరి కరుణాకర్. గార్లపల్లి మల్లేశం అంబేద్కర్ సంఘాల నాయకులు ఉప్పరి దేవదాస్ అనిల్. శ్రీకాంత్. శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థి దశలో గడిపిన క్షణాలు జీవితాంతం గుర్తుంటాయి

**- ముఖ్య అతిథులుగా తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి,**

**- మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్**

మేకార్తి దినపత్రిక

వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాత విద్యార్థుల సమ్మేళనం (అలుమ్ని మీట్) శనివారం ఘనంగా జరిగింది. దశాబ్దాల క్రితం ఇక్కడ విద్యనభ్యసించిన విద్యార్థులంతా ఒక్కచోట చేరి తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు కొత్తకాపు శివసేన రెడ్డి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థి దశలో గడిపిన క్షణాలు జీవితాంతం గుర్తుంటాయని, పాత మిత్రులను కలుసుకోవడం ఒక గొప్ప అనుభూతిని




ఇస్తుందని పేర్కొన్నారు. సాంకేతిక విద్యను అభ్యసించిన పాత విద్యార్థులు ప్రస్తుతం సమాజంలోని వివిధ ఉన్నత పదవుల్లో ఉండటం గర్వకారణమన్నారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కళాశాలలో క్రీడా మైదానాల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. పెబ్బేరు పాలిటెక్నిక్ కళాశాల ఎందరో గొప్ప ఇంజనీర్లను తీర్చిదిద్దిందని కొనియాడారు. పాత విద్యార్థులు తమ సొంత కళాశాల అభివృద్ధికి, ప్రస్తుత విద్యార్థుల ఉపాధి అవకాశాలకు అండగా నిలవాలని కోరారు. పట్టణ ప్రథమ పౌరుడిగా కళాశాల మౌలిక వసతుల కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. కళాశాల ప్రాంగణం పాత విద్యార్థుల సందడితో కోలాహలంగా మారింది. చదువు చెప్పిన అప్పటి ప్రిన్సిపాల్ గంధం రంగస్వామి, గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జయచంద్ర,వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి,కౌన్సిలర్లు పర్వీన్ షకీల్,తాటికొండ కృష్ణ, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ కారుపాకుల వెంకట్ రాములు, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు, దయాకర్ రెడ్డి,రంజిత్ కుమార్, రణధీర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు కాంగ్రెస్ నాయకులు, వివిధ బ్యాచ్‌లకు చెందిన పాత విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నల్లని రాము కుటుంబ సభ్యులకు పలువురు ప్రజాప్రతినిధుల పరామర్శ

మేకార్తి దినపత్రిక



చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామం నందు ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతి చెందిన తెదేపా యువ నేత నల్లని రాము మృతికి సంతాపం తెలియజేస్తూ కూటమినేతలతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మరియు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని రాము చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com